



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జనవరి 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం: సీపీ సజ్జనార్

**మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం**

**వ్యక్తిగత దాడులు విమర్శలు కావు.. అవి నేరమే**

**మహిళల గౌరవంపై దాడులు ప్రగతిపై దాడులే**

**అవమానం, వివక్ష, చరిత్రహననం ఇక సహించేదిలేదు**

**ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం**

హైదరాబాద్, జనవరి 14: తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారమైన ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఈ సిట్ దర్యాప్తు జరగనుంది. ఈ నేపథ్యంలో మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజాజీవితంలో విమర్శలు సహజమే అయినా, మహిళలపై వ్యక్తిగత దాడులు, అసభ్య వ్యాఖ్యలు, ప్రతిష్ఠ హననం చేయడం విమర్శల కిందికి రావని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితమని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్తా కథనాల పేరుతో మహిళలపై జరుగుతున్న దూషణలు అసహ్యకరమని పేర్కొన్నారు. మహిళలను అవమానించడం, కించపరచడం ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. పాలన, పోలీస్ శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా అన్ని రంగాల్లో మహిళలు ముందువరుసలో నిలబడి నాయకత్వం వహిస్తున్నారని గుర్తు చేశారు. ఇల్లు, ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తూ కుటుంబాన్ని

(మిగతా 2వ పేజీలో)

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు పర్వం

**మహిళా ఐఏఎస్‌పై కథనాల వ్యవహారంలో దర్యాప్తు వేగం**

**ఇన్‌పుట్ ఎడిటర్, రిపోర్టర్ అరెస్టౌ మరో జర్నలిస్టుకు నోటీసులు**

**ఎన్టీవీ కార్యాలయంలో సోదాలు, కంప్యూటర్ పరికరాల స్వాధీనం**

హైదరాబాద్: మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాల ప్రసారం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును మరింత ఉధృతం చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో సాగుతున్న ఈ విచారణలో భాగంగా ఎన్టీవీ ఛానెల్‌కు చెందిన ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్ సుధీర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో రిపోర్టర్ పరిపూర్ణాచారిని విచారించిన అనంతరం నోటీసులు జారీ చేసి విడుదల చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్‌రంజన్ ఫిర్యాదు మేరకు ఈ నెల 10న సీసీఎస్‌లో కేసు నమోదైంది. కథనాల ప్రసారానికి సంబంధించి ఎన్టీవీతో పాటు పలు టీవీ ఛానెల్స్, యూట్యూబ్ వేదికలు, డిజిటల్ మీడియా సంస్థల పేర్లను

(మిగతా 2వ పేజీలో)



## తొలిరోజే కోడి పందేలలో కోట్ల రూపాయల లావాదేవీలు

**ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు హాజరు**

**పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో కోతి, గుండాట, కోతముక్క జూదాలు**

**విజేతలకు భారీ బహుమతులు, కొన్ని పందేలు నిమిషాల్లో ముగింపు**

**హైదరాబాద్, తెలంగాణ నేతల హాజరు**

**రెవెన్యూ, పోలీసులు కంట్రోల్, కానీ పందేల ఉత్సాహం అడ్డుకుపడలేదని వెల్లడింపు**



అమరావతి: ఉమ్మడి పశ్చిమగోదావరిలో బుధవారం కోడి పందేలు భారీస్థాయిలో

(మిగతా 2వ పేజీలో)

## జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ




**పండుగపూట ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**విచారణకు పిలవాల్సిందిపోయి అర్ధరాత్రి దాడులా వ్యవహారం**

**డీజీపీ జర్నలిస్టులను నేరస్తుల్లా చూడటం దురదృష్టకరం**

**కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీను గుర్తు చేస్తోందన్న ఆరోపణ**

**జర్నలిస్టులను విడుదల చేయాలన్న డిమాండ్**

# స్థానిక సంస్థల్లో బీసీలకు బలమైన ప్రతినిధ్యం

## మున్సిపాలిటీల్లో 31.4%, కార్పొరేషన్లలో 30% రిజర్వేషన్

**121 మున్సిపాలిటీల్లో 38 చైర్మన్ పదవులు బీసీలకే**

**10 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 మేయర్ సీట్లు కేటాయింపు**

**బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా నిర్ణయం**

**చైర్‌పర్సన్లు, మేయర్లు, వార్డుల రిజర్వేషన్లపై నోటిఫికేషన్ విడుదల**




హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియకు ప్రభుత్వం తుది మెట్టు వేసింది. వార్డులు, డివిజన్లు, చైర్‌పర్సన్, మేయర్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ పురపాలక శాఖ అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మహిళల వారీగా స్థానిక సంస్థల్లో ఎన్ని స్థానాలు కేటాయించాలో స్పష్టంగా పేర్కొంది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి జారీ చేసిన జీవో నంబర్ 14తో రిజర్వేషన్ రూపకల్పన పూర్తయింది. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఈ రిజర్వేషన్లు వర్తిస్తాయి. మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ స్థానాలను ఖరారు చేశారు. అదే సమయంలో వెనుకబడిన తరగతులకు సంబంధించి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రామాణికంగా తీసుకుని సీట్ల సంఖ్యను

(మిగతా 2వ పేజీలో)



మా పాఠకులకు, రిపోర్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

**సంక్రాంతి శుభాకాంక్షలు**

**సంక్రాంతి సందర్భంగా గురువారం కార్యాలయమునకు సెలవు. కావున శుక్రవారం ఎడిషన్ వెలువడదు. పునర్దర్శనం శనివారం**

## కాళేశ్వరం మూడో టీఎంసీకి పునర్వినియోగ యోచన



**తుమ్మిడిహెట్టి సుందిళ్ల అనుసంధానంతో విస్తృత ప్రయోజనాలు**

**మూడో టీఎంసీ పనులకు చేసిన ఖర్చు వృథా కాకుండా చర్యలు**

**హైదరాబాద్ భవిష్యత్ అవసరాలకు వాటర్ గ్రిడ్ ఆలోచన**

**మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లలో భారీ నీటి నిల్వలపై దృష్టి**

**నీరుపారుదల శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు**

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు ప్రారంభించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టగా, అనంతరం మరో టీఎంసీ తరలింపునకు కూడా పనులు ప్రారంభించింది. మూడో టీఎంసీకి భారీ అంచనాలతో పనులు చేపట్టగా, ఇందులో పెద్ద మొత్తంలో పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత--చేవెళ్ల ఎత్తిపోతల పథకంలోని పనులను తిరిగి వినియోగంలోకి తేవాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు నీటిని ఎత్తిపోత చేయడానికి డీపీఆర్ రూపకల్పనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుందిళ్లకు వచ్చే జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్,

(మిగతా 2వ పేజీలో)

# స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ తాజ్ పూర్ గ్రామపంచాయతీ

### చెత్త రహిత
### గ్రామపంచాయతీ లక్ష్యం: ర్యాకల సంతోష -శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో "స్వచ్ఛ సంక్రాంతి -- స్వచ్ఛ గ్రామపంచాయతీ" కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలోని ప్రతి కాలనీ చౌరస్తాలో చెత్త డబ్బాలను ఏర్పాటు చేశారు, సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా సూచించిన డబ్బాలోనే చెత్త వెయ్యాలని తెలిపారు, చెత్తని ఎక్కడపడితే అక్కడ వేస్తే గ్రామపంచాయతీ నుండి జరిమానా కూడా విధిస్తామని తెలిపారు. గ్రామంలో శాశ్వత పారిశుద్ధ సంస్కృతి అభివృద్ధి చేయాలని అన్నారు.చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మన గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఒక వర్గ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇన్‌స్టాగ్రామ్ వలలో చిక్కిన బాధితులు దంపతుల బ్లాక్‌మెయిల్ బాగోతం

కరీంనగర్ : సోషల్‌మీడియాను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా సాగించిన ఓ దంపతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తూ పరిచయాలు పెంచుకున్న మహిళ, తన వలలో పడిన వారితో డబ్బు తీసుకుని ఏకాంతంగా గడిపేది. అదే సమయంలో ఆమె భర్త గుట్టుగా వీడియోలు తీసి, వాటిని ఆధారంగా చూపిస్తూ బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ విధంగా రెండేళ్లుగా పలువురిని మోసం చేసిన కరీంనగర్‌కు చెందిన దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఈ దంపతులు గత పదేళ్లుగా కరీంనగర్ ఆరెపల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. భర్త గ్రానైట్, ఇంటీరియర్ డిజైన్ వ్యాపారం నిర్వహించగా, భార్య యూట్యూబ్ చానల్ నడుపుతోంది. వ్యాపారంలో నష్టాలు రావడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సోషల్‌మీడియా వేదికగా పథకం రచించారు. మహిళకు ఇన్‌స్టాగ్రామ్‌లో వెయ్యికి పైగా ఫాలోవర్స్ ఉండటంతో, ఆ పరిచయాలను ఆసరాగా చేసుకుని అక్రమ కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఆమె పోస్టులు చూసి ఆకర్షితులై సంప్రదించిన వారిని ఇంటికి లేదా ఇతర ప్రదేశాలకు పిలిచి, ముందుగా డబ్బు తీసుకునేవారు. ఆ సమయంలో భర్త రహస్యంగా వీడియోలు రికార్డ్ చేసేవాడు. అనంతరం ఆ వీడియోలను బయటపెడతామంటూ బెదిరిస్తూ భారీగా డబ్బులు వసూలు చేసేవారు. ఈ బ్లాక్‌మెయిల్ దందాలో వ్యాపారులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, యువకులు పలువురు బాధితులుగా మారినట్లు పోలీసులు గుర్తించారు. వసూలు చేసిన డబ్బుతో దంపతులు విలువైన ఆస్తులు కూడబెట్టారు. సుమారు రూ.65 లక్షల విలువైన ప్లాట్, ఖరీదైన ఫర్నిచర్, రూ.10 లక్షల కారును కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. మహిళకు తన ఫాలోవర్స్‌లో సుమారు వంద మందితో పరిచయాలు ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇటీవల కరీంనగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఈ దంపతులు మరింతగా వేధించారు. గతంలో అతడి నుంచి సుమారు రూ.14 లక్షల వరకు వసూలు చేసిన దంపతులు, మరోసారి రూ.5 లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు దిగారు. డబ్బు ఇవ్వకపోతే



వీడియోలను బహిర్గతం చేస్తామని, ప్రాణహానీ చేస్తామని కూడా హెచ్చరించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు, సమర్పించిన ఆధారాల మేరకు కేసు నమోదు చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులైన దంపతులను అరెస్టు చేశారు. వారి నుంచి కారు, మొబైల్ ఫోన్లు, నగదు, చెక్కులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.

# తొలిరోజే కోడి పందేలలో కోట్ల రూపాయల లావాదేవీలు

జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచే పందెగాళ్లు పలు చోట్ల వాటికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి భారీగా కార్లలో తరలివచ్చుటంతో బరుల వద్ద ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఏలూరు జిల్లాలో దుగ్గిరాల, మీర్జాపురం, చేబ్రోలు, గొల్లగూడెం, కొయ్యలగూడెం, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, చింతలపూడి, పోలవరం ప్రాంతాలు, డెల్టాలో భీమవరం, పాలకొల్లు, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో వందల సంఖ్యలో బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, గంటా శ్రీనివాసరావు, ఎంపీ సానా సతీష్‌బాబు బరుల వద్ద కనిపించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు కనకయ్య, ఆదినారాయణ హాజరై పందేలు తిలకించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనూ కోళ్లు కత్తులు దూశాయి. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం 90కు పైగా బరుల్లో దాదాపు 10 వేల పందేలు జరిగినట్లు అంచనా. కోడి పందేలు, గుండాట, కోతముక్కల్లో రూ.100 కోట్లకు పైగా చేతులు మారినట్లు అంచనా. ఐ.పోలవరం మండలం మురమళ్లలోని భారీ బరి వద్ద బుధవారం 25 పందేలు నిర్వహించారు. రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పందేలు సాగాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడి పందేలతో పాటు పెద్దఎత్తున కోతముక్క, గుండాట తదితరాలు నిర్వహించారు. విజయవాడ రూరల్, ఉప్పులూరు, కేసరపల్లి, విస్సన్నపేట, ఈడుపుగల్లు, గొడవర్రు, తిరువూరు, కంకిపాడు, ఆకునూరు, కాటూరు, గుడ్లవల్లేరు, గుడివాడ,



మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో పందేలు కాశారు. కోడి పందేల కంటే కోతముక్కలు, గుండాట, లోనాబయట, కాయ్‌రాజా కాయ్ వంటి జూద క్రీడల్లోనే రూ.కోట్లు చేతులు మారాయి. గన్నవరం పరిధిలోని కేసరపల్లిలో పందెగాళ్లను ఆకట్టుకునేందుకు మూడు కార్లను బహుమతిగా పెట్టారు.

# జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ

**పండుగపూట ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**నోటీసులతో విచారణకు పిలవాల్సింది పోయి అర్ధరాత్రి దాడులా వ్యవహారం**

**డీజీపీ జర్నలిస్టులను నేరస్తుల్లా చూడటం దురదృష్టకరం**

**కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోందన్న ఆరోపణ**

**అరెస్టులను ఉపసంహరించి జర్నలిస్టులను విడుదల చేయాలన్న డిమాండ్**


హైదరాబాద్, జనవరి 14 : తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను అత్యంత అమానవీయంగా, చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పండుగ వాతావరణం నెలకొన్న సమయంలో జర్నలిస్టులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పాలన తీరును చూస్తే దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా స్వేచ్ఛను అణిచివేసే దిశగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. జర్నలిస్టులను రాష్ట్ర డీజీపీ నేరస్తుల్లా చూడటం దురదృష్టకరమని పేర్కొన్నారు.



ప్రజాస్వామ్యంలో మీడియా కీలక స్థంభమని, అలాంటి జర్నలిస్టులపై ఈ రీతిలో చర్యలు తీసుకోవడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. విచారణ అవసరం ఉంటే జర్నలిస్టులకు ముందుగా నోటీసులు ఇచ్చి పిలవాల్సిందని కేటీఆర్ సూచించారు. అర్ధరాత్రి వేళ వారి ఇళ్లకు వెళ్లి అరెస్టులు చేయడం అతిగా వ్యవహరించడమే కాకుండా, భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నంగా భావించాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజల్లో ప్రభుత్వంపై అనుమానాలు పెంచుతాయని హెచ్చరించారు. మీడియాను నియంత్రించాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు. జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియాపై ప్రతీకార ధోరణితో వ్యవహరించడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. లేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

## హయత్ నగర్- పద్మావతి కాలనీ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### పద్మావతి కాలనీ ప్రెసిడెంట్, ప్రముఖ రియాల్టర్ బండారు సుధాకర్ రెడ్డి



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్, పద్మావతి కాలనీ ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కోరుకుంటూ మీ బండారు సుధాకర్ రెడ్డి, యువతకు విద్యార్థులకు హెచ్చరిక మంజా వాడకంలో జాగ్రత్తలు: మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం.మంజా వాడకుండా, పత్తి తాడు లేదా.! సహజ పీచుతో తయారైన తాడు వాడండి. హయత్ నగర్ ప్రాంత మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు



### క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## యువత క్రీడా స్ఫూర్తిని చాటాలి

### క్రీడా ప్రతిభ చూపేవారికి ప్రోత్సాహాన్ని అందిస్తాం
### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 లో భాగంగా 8వ రోజు టోర్నమెంట్ స్పాన్సర్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు. క్రీడలను తిలకించి క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపే వారికి మా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడలతో ఆరోగ్యంతో చదువులో చురుగ్గా రాణిస్తారు అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని యువత క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు సూచించారు

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంస్థాన్ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
### ::: స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంస్థాన్ గ్రామ ప్రజలకు "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా "శుభం" జరగాలని మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కోరుకుంటూ మీ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**"యువతకు విద్యార్థులకు హెచ్చరిక "మంజా వాడకంలో జాగ్రత్తలు:**

మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం.మంజా వాడకుండా, పత్తి తాడు లేదా.! సహజ పీచుతో తయారైన తాడు వాడండి. తెలంగాణ ప్రజలకు, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, నా ప్రాంత మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు మా కస్టమర్లకు మార్కెటింగ్ మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్



**తెలుగు రాష్ట్రాల ప్రజలకు మార్కెటింగ్ మిత్రులకు మా కస్టమర్లకు "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా "శుభం" జరగాలని మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కోరుకుంటూ నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు**



## గంగారెద్దుల విన్యాసాలతో కిక్కిరిసిన శిల్పారామం....

### శిల్పారామం లో సందర్శకులను ఆకట్టుకుంటున్న సంక్రాంతి సంబరాలు...



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభ మ య్యాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల , ఎరుకలసాని, పిట్టలదొర మొదలైన వారి జానపద కళారూపాలు అన్ని శిల్పారామం లో కొలువుతీరి ఉన్నారు. సందర్శకులు కళారూపాలు ఆదరిస్తున్నారు. సెల్ఫీ లు , ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నారు. ఈరోజు బాగు పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలందరికీ భోగిపళ్లు ఉత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీమతి తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలు అలరించాయి, శ్రీమతి రేణుక ప్రభాకర్ శిష్య బృందం"గోదా కళ్యాణం" , శ్రీ వాసుదేవ రావు బృందం "పాతాళ భైరవి" సురభి నాటకం ఎంతగానో ఆకట్టుకుంది.

## శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు....

### లచ్చగొని శ్రీకాంత్ యాదవ్.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం...భోగి మొదలు, కనుమ పదిలంమీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కోసం... " మంజా వాడకంలో జాగ్రత్తలు: మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.



## అల్లీపూర్ లో ఘనంగా సంక్రాతి ఉత్సవాలు, ముగ్గుల పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14

సంక్రాతి సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మొట్ట మొదటిసారి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాతి ఉత్సవాలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లీపూర్ ఆడపడుచులు తమ తమ రంగవల్లులతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ ఉత్సవంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత, అందరు పాల్గొని ఇట్టి కార్యక్రమన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతిగా పూదరి శ్రీజ, రైస్ కుక్కర్. రెండవ బహుమతి, అత్తినేని వనిత ప్రెసర్ కుక్కర్, మూడవ బహుమతి పోతుగంటి రోషిని హాట్ బాక్స్. నాలుగవ బహుమతి రాజమణి. ఐదవ బహుమతి అందె పావని లతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ ఆడపడుచులందరికి ఒక్కో జ్ఞాపిక, బహుమానంగా ప్రదానం చేయడం జరిగింది.



## వైభవంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రోజున శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలె మనీషా – రాజేష్ బాబు,మాజీ సర్పంచ్ బాలె శోభారాణి, మాజీ ఎంపీటీసీ బాలె చంద్ర శేఖర్, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, పురోహితులు శ్రీమాన్ నంబి వాసు దేవ్, సురేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## అర్చకుడిని సన్మాణించిన నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14జగిత్యాల జిల్లా రాయికల్ మండల అర్చక సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన భూపతిపూర్ గ్రామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు కాకుస్తం వంశీకృష్ణని గ్రామ నాయకులు మహేందర్, జక్కుల చంద్రశేఖర్, ఆలయ చైర్మన్ సంకోజి మహేష్, నాగెల్లి తిరుపతి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలొ అర్చకులు వెంకట రమణ, ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో సంక్రాంతి శోభ౹ ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

### - ముగ్గుల పోటీలో,చీరల పంపిణీతో కళకళలాడిన గ్రామాలు





కల్వకుర్తి, జనవరి 14 వార్త మిర్రర్ ప్రతినిధి:– సంక్రాంతి పండుగ శోభను తలపించేలా కల్వకుర్తి నియోజకవర్గంలోని పల్లెలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి పల్లెలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఆడపడుచుల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామాన్ని పండుగ వాతావరణంతో నింపాయి. రంగురంగుల ముగ్గులు, మహిళల ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య గ్రామం మొత్తం సంక్రాంతి సందడితో మారుమోగింది.పోటీల్లో విజయం సాధించిన వారికి ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి బహుమతిగా రూ.3,000 నగదు తో పాటు పట్టు చీర, రెండో బహుమతిగా రూ.2,000 నగదు తో పాటు పట్టు చీర అందజేశారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఆడపడుచికి చీరలు అందజేయడంతో మహిళల్లో మరింత ఆనందం వెల్లివిరిసింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ఆడపడుచులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వార్డ్ సభ్యునికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల రాజ్ కుమార్ ఇటీవల వార్డ్ మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా రాయికల్ మండల పద్మశాలి కార్యవర్గం వార్డ్ మెంబర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. అల్లీపూర్ లోని రాజకుమార్ స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించి మొక్కను బహుమతిగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పద్మశాలి అధ్యక్షులు గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి పారిపెల్లి నారాయణ, ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మీనారాయణ, సహాయ ప్రచార కార్యదర్శి కడకుంట్ల మనోహర్, అల్లిపూర్ పద్మశాలి ఉపాధ్యక్షులు పోతుసత్యం, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు సిరిపురం రాజ్ కుమార్, పద్మశాలి యువజన సంఘం కోశాధికారి నామని లక్ష్మీ నరసయ్య, బొమ్మ కంటి రాజేశం, గాజంగి ఆనందం, పద్మశాలి కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు గాలిపటాలు అందజేత

మియాపూర్ వార్త మిర్రర్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. పండగలను అందరూ సంతాషశీగా జరుపుకోవాలని, కానీ కొందరు తమ ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని గాలిపటాలు, మాంజా ధారాలను కొనలేకపోతారని, అలాంటి వారికి తనవంతుగా గాలిపటాలు అందజేసి, ఆ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారునంది నాగులు, రాము, మల్లేష్, కాసాని రాములు, శ్రీధర్, నరేష్, సోనూ, రామకృష్ణ పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

సంస్థాన్ నారాయణపురం జనవరి 14( వార్త మిర్రర్)

స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ తరపున ప్రచారం చేసిన ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల భవనము కేవలం ఒకే ఒక గది ఉండడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్ని పంపించడానికి నిరాకరిస్తున్నారని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ భాస్కర్ గారి దృష్టికి తీసుకువెళ్లగానే ఆరోజు ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సర్పంచ్ ఎన్నికలలో అల్లందేవి చెర్వు గ్రామంలో సుర్వి సౌజన్య రాజు గౌడ్ నీ గెలిపించినట్లయితే గెలిచిన నెల రోజుల లోపలనే స్కూల్ బిల్డింగ్ కు శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చారు,మాట ఇచ్చిన ప్రకారమే నేడు అల్లందేవిచెరువు గ్రామ ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసి మాట నిలబెట్టుకున్నారు.ఇ.ఎల్.వి భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఆ ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక కూడా ప్రజలు ప్రభుత్వ పాఠశాలకు పంపించకుండా అప్పులు చేసి మరీ ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించే దుస్థితి నెలకొన్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ నా దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం నాకు చాలా ఆనందంగా ఉంది,పేద విద్యార్థులకు చదివించే అవకాశం నాకు రావడం నేను అదృష్టంగా భావిస్తున్నాను ఈ స్కూల్ బిల్డింగు పూర్తి అవ్వగానే అల్లందేవిచెరువు, నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాల ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూలుకు పంపించాలని ప్రైవేట్ స్కూల్లకు దీటుగా ఇక్కడ విద్యను అందించే బాధ్యత ఈ గ్రామ సర్పంచ్, ఎంఈఓ శ్రీనివాసులు చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కనకసేన అల్లందేవిచెరువు గ్రామ ఉపసర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామి యాదవ్,చిమిర్యాల గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, లింగవారిగూడెం గ్రామ సర్పంచ్ కత్తుల వాసు, అల్లందేవిచెరువు గ్రామ వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,పుట్టపాక ఉపసర్పంచ్ కిరణ్, సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,గుజ్జ ఉపసర్పంచ్ ఎలిజాల శీను,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల రాజేష్,సిపిఎం మండల నాయకులు గుండు జంగయ్య గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ సిబ్బంది ఏర్పుల నాగేష్ వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మన తెలంగాణ కొండాపూర్ రిపోర్టర్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు బుధవారం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ఎండీ యాసీన్ కేక్ కట్ చేసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుగా యాసీన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ బస్వారాజ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్ట్ మిత్రులు మరియు అభిమానులు పాల్గొన్నారు. వారందరూ యాసీన్ కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.యాసీన్ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇటిక్యాలలో ఘనంగా సంక్రాతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వీధిలోనీ మహిళలు సంక్రాతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం రోజు భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు చేసి అందరూ కలిసి మెలిసి ఆడుతూ, పాటలు పాడుతూ ఆనందంగా పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవయిత్రి చిలకమర్రి విజయలక్ష్మి మాట్లాడుతూ భోగి మంట అనేది సామాన్యమైనది కాదని, అగ్నిహోత్రం వంటిదని, మన ఇంటి ముందు భోగిమంట వేస్తే పీడలన్నీ కూడా తొలగిపోతాయని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమంలో బెజ్జారపు లక్ష్మీ రవీందర్, గట్ల లత, సుప్రియ, హరిత, రొట్టె లతిక, రొట్టె విజయ, బుచ్చక్క, మల్యాల లత, నేహశ్రీ, లలిత, శ్రీవల్లి, వైష్ణవి, యువతులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు...

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్...



మాదాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం...

### భోగి మొదలు, కనుమ పదిలం

మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్. కోరారు..మంజా వాడకంలో జాగ్రత్తలు... మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.




## ఎన్ టివి జర్నలిస్ట్ ల అక్రమ అరెస్టులపై జగిత్యాలలో జర్నలిస్ట్ ల నిరసన..

### జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 14

జగిత్యాల జిల్లా కేంద్రం లో ని తహిసిల్ చౌరస్తా వద్ద ఎన్ టివి ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్ ల అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ టి యూ డబ్ల్యూ జె (ఐజెయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## గడప గడపకు మన సర్పంచ్ అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన - జైతురాం సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని జేతురం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ గడప గడపకు మన సర్పంచ్ అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు, ఓట్లప్పుడు ఎలాగైతే ప్రజల వద్దకు గడప గడపకు వెళ్లి ఆడుకున్నాము, ఓట్లు వేసిన ప్రజల యొక్క సమస్యలను కూడా తెలుసుకోవడానికి గడప గడపకు వెళ్లి వాళ్ల సమస్యలు తెలుసుకుంటూ అక్కడే అధికారులకు ఫోన్లు చేసి వాటి యొక్క పరిష్కారం దిశగా కొత్త కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు, నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాడు, వారంలో ఒక్కొక్క తండాకు ఒక్కొక్క రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంతో ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారూ, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులను, విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యం చేశారు



## శ్రీ బాలాజీ రామకృష్ణ (వెంకటేశ్వర స్వామి) కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 14

చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్ లో గల శ్రీ అలివేలు,పద్మావతి సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉప్పగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి,కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు,గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య,యాదయ్య,చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు..

# డప్పుల దరువుతో ఊర్కొండలో రాస్తారోకో

### - మేము కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లో ఉంటాం





కల్వకుర్తి, జనవరి 14 వార్త మిర్రర్ ప్రతినిధి:– డప్పుల దరువు, నినాదాల హోరెత్తిన ఊర్కొండ మండలం ఉద్యమ నాయకులతో గళం విప్పింది. ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా ఓబీసీ అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఊర్కొండ మండలంలో ఐదో రోజులుగా నిరసన తెలుపుతూ బుధవారం కోదాడ––జడ్చర్ల జాతీయ రహదారి ప్రక్కన మండల జేఏసీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనంతరం డప్పుల దరువుతో రాస్తారోకో నిర్వహించగా, రహదారి పై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. డప్పుల శబ్దాలు, ఉద్యమ నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి.ఈ ఉద్యమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ చైర్మన్ పరిరక్షణ సమితి సభ్యులు సింగిరెడ్డి పరమేశ్వర్, బహుజన శోభాయాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అశోక్, ఊర్కొండ మండల బీజేపీ సీనియర్ నాయకులు తాడెం చిన్న సంఘీభావం ప్రకటించారు.కల్వకుర్తి జేఏసీ నాయకులు ఆయిల్ సదానంద గౌడ్, జడ్చర్ల జిల్లా అధ్యక్షులు ఆలకుంట వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాధాకృష్ణ, బి. నరేందర్ గౌడ్ (మాదారం), బుడుమ జంగయ్య, వెంకటేష్ (ముచ్చర్లపల్లి), అండేకర్ పవన్ కళ్యాణ్, డాన్ శివ, అర్జునయ్య, మధు, షబ్బీర్, బీజేపీ సీనియర్ నాయకులు, కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు నేరేడు మల్లేష్, శ్యాంసుందర్ రెడ్డి, అరవింద్ గౌడ్, ఓర్సు శివ పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. డప్పు కళాకారులు రాములు, ఆంజనేయులు (ఊర్కొండ పేట), బండారి శివుడు, రాజు, నారం రెడ్డి తమ కళతో ఉద్యమానికి ప్రాణం పోశారు. మండలంలోని యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

## శ్రీ పాపి రెడ్డి కాలనీలో భోగి పండుగను ఘనంగా నిర్వహించిన కాలనీ వాసులు



ఎల్బీనగర్ 14 జనవరి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పాపి రెడ్డి కాలనీలో భోగి పండుగ పర్వదినాన్ని తెల్లారు జామున ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాలనీ అధ్యక్షులు × సాంబయ్య, జనరల్ సెక్రటరీ రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనునాయక్, ఖజానాదారు రమేష్ ఠ రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మమత, ఉమారాణి, రవి కుమార్, జయరాం, దేవాలయ ఉపాధ్యక్షులు అమర్ సింగ్, దేవాలయ జాయింట్ సెక్రటరీ శివ శంకర్, హుస్సేన్, కాలనీ పెద్దలు అనిల్ శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, వినోద్, శిరీష, ఘూసి రామ్, సురేష్ లతో పాటు కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు మరింత వైభవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంప్రదాయ భోగి మంటలు వెలిగించి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులు అందరూ సమానంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ఉత్సాహంగా జరిపారు. సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలు అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా కాలనీ పరి శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని భోగి వేడుకలను నిర్వహించిన విధానం ప్రశంస నీయమని పలువురు కాలనీ పెద్దలు పేర్కొన్నారు. కాలనీ వాసుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, స్నేహభావం ఈ కార్యక్రమం ద్వారా మరింత బల పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి పండుగలు సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాకుండా ప్రజల మధ్య శాంతిని పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ సిద్దేశ్వర స్వామి, వడ్డే ఓబన్న ల జయంతి వేడుకలు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి వారి 854 వ జయంతి వడ్డే ఓబన్న 219వ జయంతి లను పురస్కరించుకొని ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామివారి ఆశీర్వాదాలు భారతదేశంలో నివసిస్తున్న భారతీయుల అందరి పైన ఉండాలని ఆ స్వామివారి ఆశీర్వాదాలతో అందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ జయంతి కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి. రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు రవి, రేపన్ హనుమంతు, పల్లపు మల్లేష్, తాయప్ప, శ్రీను, హనుమంతు, మారుతి, శ్రీకాంత్ ,హసేన్, ఉలుగయ్య, దస్తప్ప, లక్ష్మణ్, రమేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గోవుల రవాణా, వధ మరియు మాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 : హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్, జిహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ మల్లాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ మరియు మాంస విక్రయాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో ట్రక్కుల ద్వారా గోవులను అక్రమంగా తరలించి, బాలాపూర్ స్లాటర్ హౌస్‌లో రాత్రి సమయాల్లోనే వధ ప్రక్రియను నిర్వహిస్తూ, భారీ స్థాయిలో మాంసాన్ని నగర ప్రాంతాలకు తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు.వధ ప్రక్రియ సమయంలో వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసన వల్ల సుల్తాన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అక్రమ మరియు అమానుష కార్యకలాపాలను ప్రశ్నించిన స్థానికులను ప్రాణహానీ బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడానికి ప్రజలు భయపడుతున్న కారణంగా, సమిష్టిగా ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలిపారు.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ మరియు మాంస విక్రయాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించకపోతే భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి రామ చారీ మంగపతి నాయక్ ఎ యాదిరెడ్డి క్యారాగారి అరవింద్ కిరణ్ రాజ్ కుమార్ సుధాకర్ వినోద్ చైతన్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో తగ్గుముఖం పట్టిన చలి

**రాష్ట్రవ్యాప్తంగా పెరిగిన ఉష్ణోగ్రతలు**

**సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీలు అధికం.. ముగిసిన 'కోల్డ్‌వేవ్ 2.0'**

**వచ్చే పది రోజులు పొడి వాతావరణం.. మళ్లీ తిరుగుతున్న ఫ్యాన్లు..**

**సంగారెడ్డి, కామారెడ్డి సరిహద్దుల్లో తేలికపాటి వర్ష సూచన**



తెలంగాణను గత నెల రోజులుగా గజగజ వణికించిన చలి తీవ్రత ఒక్కసారిగా తగ్గిపోయింది. సాధారణంగా శివరాత్రి వరకు కొనసాగాల్సిన చలి ఈసారి సంక్రాంతి ముందే కనుమరుగవుతోంది. ఎముకలు కొరికే చలిగాలుల స్థానంలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలకు చలి నుంచి ఉపశమనం లభించినట్లయింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీల వరకు పెరిగాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేడు పగటి ఉష్ణోగ్రతలు 29 నుంచి 31 డిగ్రీలకు చేరే అవకాశం ఉంది. ఎండ తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు మళ్లీ ఫ్యాన్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న 'కోల్డ్‌వేవ్ 2.0' (రెండో దశ చలిగాలులు) ముగిసిందని వాతావరణ నిపుణులు తెలిపారు. వచ్చే వారం పది రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలో ఉంటాయని, తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం నెలకొంటుందని అధికారులు వివరించారు. మరోవైపు, ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌లో వాతావరణం స్వల్పంగా మారనుంది. సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని బీదర్ సరిహద్దు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాత్రి వేళల్లో చలి తీవ్రత కొంత ఉన్నప్పటికీ, పగటి పూట మాత్రం సాధారణ వేడి కొనసాగనుంది. గాలిలో తేమ శాతం తగ్గడం వల్ల పగటిపూట పొడి వాతావరణం ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల మధ్యాహ్న సమయాల్లో ఎండ ప్రభావం కొంత అధికంగా అనిపించే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు.